# S-7-A
# మధ్యంతర పరీక్షలు (2018 - 19)
## ప్రథమ భాష - తెలుగు
## పార్టు - ఎ & బి

**తరగతి : 7** (గరిష్ఠ మార్కులు : 80) **సమయం : 2.45 గం॥**

**విద్యార్థులకు సూచనలు :**

1. ప్రశ్నపత్రంలో (పార్ట్ ఎ , బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ - ఎ తో పాటు పార్ట్ - బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 2.30ని సమయం ఉంటుంది.
4. పార్ట్-ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్-బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్న పత్రంలోనే రాయాలి.
5. పార్టు - ఎ-లో రెండు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
7. సమాధానాలు స్పష్టంగా రాయాలి.

**మార్కులు : 60** పార్ట్ - ఎ

**I. అవగాహన - ప్రతిస్పందన : (24 మార్కులు)**

1. ఈ కింది పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించి, భావం రాయండి. 8 మా॥

కలిమి గల లోభి .................................... గువ్వల చెన్నా...!

(లేదా)

మొదలు చూచిన కదు.................................... సజ్జన మైత్రి...!

**ఈ క్రింది పరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4×1=4 మా ॥**

క్రాంతి కూడా తాతయ్య వాళ్ళ ఊరికి పోతానంటే వాళ్ళ నాన్న ఒప్పుకోలేదు. క్రాంతి వాళ్ళ నాన్న చంద్రశేఖర్ బ్యాంకు ఉద్యోగి ... పేరులో చంద్రుడున్నా సూర్యునిలా ఎప్పుడూ చిటపటలాడుతూనే ఉంటాడు. అందుకే నాన్నంటే క్రాంతికి భయం. అందుకు తగ్గట్లు ఏదో తప్పుచేసి దొరికి పోతుంటాడు. ఇంటికి వెళ్ళే సరికి వాళ్ళ మామయ్య శ్రీను కన్పించాడు. ఎప్పుడూ అయితే సంతోషంతో చుట్టుకునేవాడు కాని, అప్పుడున్న పరిస్థితిలో పిసరంత నవ్వుతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. కాళ్ళు చేతులు కడుక్కుని అన్నం తినేందుకు కూర్చున్నాడు బుద్ధిమంతుడిలాగా

ప్రశ్నలు :

2. పై పద్యభాగం నుండి చంద్రుడికి, సూర్యుడికి మధ్య తేడా ఏమిటని భావిస్తున్నారు ?

3. భయం వల్ల జరిగేదేమిటి ?

4. మామయ్య శ్రీనును చూసిన క్రాంతి ఎందుకు దగ్గరకు వెళ్ళలేదు...?

5. చంద్రశేఖర్‌లోని విరుద్ధమైన లక్షణమేమిటి ?

**ఈ క్రింది లేఖను చదివి ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4×1=4 మా ॥**

కనిగిరి,
28-08-2018.

ప్రియ మిత్రుడు రాముకు,

నీ మిత్రుడు గోపి వ్రాయునది. ఉభయకుశలోపరి. నేను ఈ మధ్య సెలవులకు మా బంధువుల ఇంటికి భైరవ కోన వెళ్ళాను. అక్కడ ప్రకృతి అందాలు, జలపాతాలు బాగా అందంగా ఉన్నాయి. ఎత్తైన కొండ మీద నుండి పడే జలపాతాలు ఆనందాన్ని కలిగించాయి. అక్కడ ఉండే కొండలు చెట్లు మనసుకు ఆహ్లాదం కలిగించాయి. అక్కడ దుర్గాదేవి ఆలయం ఉంది. మన జిల్లాలో ఇలాంటి జలపాతం ఉండటం ప్రకాశం జిల్లాకే తలమానికం. నీవు కూడా సెలవులలో ఎక్కడికి వెళ్ళింది వ్రాయి.

ఇట్లు
నీ మిత్రుడు,
గోపి.

చిరునామా :

కె.రాము.
7వ తరగతి,
జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల,
చౌడవరం.
గుంటూరు జిల్లా.

6. పైలేఖ ఎవరు ఎవరికి వ్రాశారు ?

7. భైరవ కోన ఏ జిల్లాలో ఉంది ?

8. జలపాతం అంటే ఏమిటి ?

9. పై లేఖ ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**ఈ క్రింది పరిచిత పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4×1=4 మా ॥**

సాధు సంగమమున సామాన్యుడు గూడ
మంచి గుణములను గ్రహించుచుండు
పుష్ప సౌరభంబు పొందదా దారంబు
లలిత సుగుణ జాల తెలుగు బాల... !

ప్రశ్నలు :

10. దారానికి సుగంధం ఎప్పుడు అబ్బుతుంది. ?
11. సామాన్యుడు కూడా ఉత్తమ గుణాలను ఎప్పుడు గ్రహిస్తాడు. ?
12. సామాన్యుడిని ఎలా పోల్చారు ?
13. మనం ఎవరితో ఉండాలి ... ?

**ఈ క్రింది అపరిచిత గేయాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానములిమ్ము. 4×1=4 మా ॥**

చీకటి లేనిదె - వెలుతురులేదు.
కష్టం లేనిదే - సుఖం లేదు
శ్రమలేనిదే - ఫలితం లేదు
అణుకువ లేనిదే - సత్శీలం లేదు
వివేకం లేనిదే - సంతోషం లేదు.

ప్రశ్నలు :

14. సుఖం ఎలా వస్తుంది.. ?
15. వివేకం వల్ల ఏం పొందుతాము ?
16. సుఖమునకు వ్యతిరేక పదం ఏమిటి ?
17. ఏమి చేస్తే ఫలితం పొందవచ్చు ?

## II. వ్యక్తికరణ - సృజనాత్మకత : (36 మార్కులు)

**ఈ క్రింది లఘు ప్రశ్నలకు 5 లేక 6 వాక్యాలలో వ్రాయండి. 2×2=4 మా ॥**

18. పుస్తకాలను ఎలా చూసుకోవాలి ?
19. బానిసతనం అంటే ఏమిటి ?

ఈ క్రింది వ్యాసరూప ప్రశ్నలకు పది లేదా పన్నెండు వాక్యాలలో సమాధానములు వ్రాయండి.

**4×8=32 మా ॥**

20. మంచి వాళ్ళతో స్నేహం చేస్తే కలిగే ప్రయోజనాల గురించి వ్రాయండి ?

(లేదా)

శ్రీలు పొంగిన జీవగడ్డ, పాలుపారిన భాగ్యసీమ వేదాలకు నిలయమైన మనదేశ విశిష్టతను గురించి వ్రాయండి ?

21. భాష వల్ల కలిగే గొప్పదనాన్ని గురించి వివరిస్తూ మన భాషకు వన్నె తెచ్చిన కవుల గురించి వ్రాయండి ?

(లేదా)

అతిథులంటే ఎవరు ? అతిథి మర్యాద అంటే ఏమిటి ?

22. భరతఖండం భాగ్యసీమ అనడానికి కారణాలు ఏమిటి ?

(లేదా)

ధర్మరాజు, సక్తుప్రస్థుడు ఇద్దరూ దానాలు చేశారు కదా ? వీరిద్దరిలో ఎవరిది గొప్పదానం. ఎందుకు ?

23. "ఎంతటి అజ్ఞానియైన చదువుకుంటే విజ్ఞాని అవుతాడు" అన్న వాక్యాన్ని సమర్థించండి ?

(లేదా)

"అతిథి మర్యాద కథ" సంభాషణ రూపంలో రాయండి.

వృద్ధుడు : 'ఆకలి, ఆకలి!'

సక్తుప్రస్థుడు : దయ చేయండి మహానుభావా!

Regd. No. | | **S-7-B** | Marks : | |

# మధ్యంతర పరీక్షలు (2018 - 19)

## ప్రథమ భాష - తెలుగు

## పార్టు - బి

తరగతి : 7 (గరిష్ఠ మార్కులు : 20)

| విద్యా ప్రమాణాలు | అవగాహన - ప్రతిస్పందన | వ్యక్తీకరణ - సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 - 17 | 18 - 23 | 24 - 43 | | |
| కేటాయించిన మార్కులు | 24 | 36 | 20 | 80 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు : .................................................... క్రమ సంఖ్య : ....................

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.

**భాషాంశాలు : (20 మార్కులు)**

గీత గీసిన పదాలకు సరైన సమాధానాలు బ్రాకెట్లలో గుర్తించండి. 20 × 1 = 20

24. మునులు <u>విపినాలలో</u> నివసిస్తారు (అర్థాన్ని గుర్తించండి) [ ]
ఎ) అడవులు బి) నదులు సి) నగరాలు డి) పల్లెలు

25. భారతదేశం సిరి సంపదలకు **<u>ఆటపట్టు</u>** (అర్థం గుర్తించండి) [ ]
ఎ) వెలుగు బి) సందర్భం సి) సామర్థ్యం డి) నిలయం

26. నా చదువు పట్ల మా నాన్న <u>సంతృప్తిగా</u> ఉన్నాడు (వ్యతిరేకపదం వ్రాయండి) [ ]
ఎ) ఆనందం బి) సంతోషం సి) అసంతృప్తి డి) కోపం

27. ఆమె జబ్బుతో చాలా కాలం <u>బ్రతికింది.</u> (వ్యతిరేక పదం) [ ]
ఎ) చనిపోయింది బి) నిలువలేదు సి) వెళ్ళింది డి) ఏడ్చింది

28. వేటగాడు విల్లుకు <u>గుణం</u> కట్టాడు. (సమానార్థక పదములు వ్రాయండి) [ ]
ఎ) బాణం, అందం బి) అల్లెతాడు, స్వభావం
సి) గజ్జెలు, దుస్తులు డి) గొలుసుతాడు

P.T.O

29. **అర్థమును** ధర్మపద్ధతిలో సంపాదించాలి. (సమానార్థక పదములు వ్రాయండి.) [ ]

ఎ) డబ్బు-జబ్బు　　బి) డబ్బు-డబ్బు

సి) సగం-డబ్బు　　డి) సగం-పూర్తి

30. పోతన భాగవత **కావ్యమును** రచించాడు. (వికృతిని గుర్తించండి) [ ]

ఎ) కర్జం　　బి) కార్యం

సి) గబ్బు　　డి) కబ్బము

31. ఆమె చాలా **పున్నెం** చేసుకుంది. (ప్రకృతిని గుర్తించండి) [ ]

ఎ) అన్నెం　　బి) పుణ్యం　　సి) పువ్వు　　డి) పడక

32. అకారమునకు ఇ, ఉ, ఋ, లు అనే అక్షరాలు పరమైతే క్రమంగా ఏ, ఓ, ఆర్‌లు ఆదేశంగా వస్తాయి. ఇది ఏ సంధి ? [ ]

ఎ) సవర్ణదీర్ఘసంధి　　బి) యణాదేశ సంధి

సి) గుణసంధి　　డి) వృద్ధిసంధి

33. **అత్యంత** అనే పదాన్ని విడదీయండి. [ ]

ఎ) అతి+అంత　　బి) అ+అంత　　సి) అతి+ఇంత　　డి) అతి+ఎంత

34. **మూడు లోకాలు** ఏ సమాసం ? [ ]

ఎ) అవ్యయీ భావసమాసం　　బి) ద్వంద సమాసం

సి) ద్విగు సమాసం　　డి) బహువ్రీహి సమాసం

35. **తల్లియు, దండ్రియు** సమాసపదం వ్రాయండి ? [ ]

ఎ) సీతారాములు　　బి) తల్లిదండ్రులు　　సి) తల్లి, తండ్రి　　డి) తండ్రి, తల్లి

36. తృతీయా విభక్తి ప్రత్యయాలను గుర్తించండి [ ]

ఎ) కొరకున్, కై　　బి) చేత, తోడన్　　సి) అందున్　　డి) వలనన్, కంటెన్, పట్టి

37. మంచి మాటల<u>ను</u> గ్రహించండి (విభక్తిని గుర్తించండి) [ ]

ఎ) చతుర్థీ　　బి) పంచమీ　　సి) ద్వితీయా　　డి) ప్రథమా

38. క్రింది వాటిలో సరైన ప్రశ్నార్థక వాక్యం గుర్తించండి. [ ]

ఎ) సెలవు ఇవ్వండి. బి) పరీక్షలు రాయవచ్చు !

సి) ఎవరా పసిడి బొమ్మ ? డి) తిన్న వెంటనే చదువుకో !

39. ఉచితంగా చదువు చెబితే ఏ దానం ? [ ]

ఎ) అన్నదానం బి) భూదానం సి) విద్యాదానం డి) వస్త్రదానం

40. **రామారావు** బ్యాంకు ఉద్యోగి. ఏ భాషాభాగం [ ]

ఎ) నామవాచకం బి) సర్వనామం సి) క్రియ డి) విశేషణం

41. రాముడు రావణుడ్ని <u>చంపెను</u> ఏ భాషాభాగం [ ]

ఎ) సర్వనామం బి) విశేషణం సి) అవ్యయం డి) క్రియ

42. పుణ్యకాలం .... (సొంత వాక్యం రాయండి).

______________________________

43. ధర్మబుద్ధి ... (సొంత వాక్యం రాయండి).

______________________________